నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
Digital, tmedia.net.in
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
శనివారం 05/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం



▶▶| పార్కింగ్ చేస్తుండగా పోల్‌కు ఢీ

**టి మీడియా ,సెప్టెంబర్ 4 , ఢిల్లీ బ్యూరో :** శ్రీనగర్ విమానాశ్రయంలో ఒక ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఆరో నంబరు బే పై విమానాన్ని పార్కింగ్ చేస్తుండగా అది ప్రమాదవశాత్తూ ఒక సాంకేతిక స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ విమానంలోని ప్రయాణికులకు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. అయితే విమానం ముందు భాగం దెబ్బతిన్నట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. ఆ విమానం ఈ ఉదయం ముంబయి నుంచి శ్రీనగర్‌కు ప్రయాణించినట్లు పేర్కొంది. ఈ ఘటన తర్వాత విమానం మాన్యువల్ మెట్లపై నుంచి ప్రయాణికులను విమానాశ్రయ సిబ్బంది సురక్షితంగా కిందకు దించారు. అనంతరం విమానాశ్రయంలో విమాన రాకపోకలను అనుమతించారు. ఈ ఘటనపై ఇంకా విచారణ జరుగుతోందని, ప్రమాద కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఏఏఐ వెల్లడించింది.

# కొడంగల్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం





▶▶| నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దని ఆదేశం

▶▶| భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచన

**టి మీడియా ,సెప్టెంబర్ 4 , కొడంగల్ :** ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతోపాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాం?ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం**

అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**హకీంపేట్‌ఎడ్యుకేషన్ పనులపై ఆరా**

దౌలతాబాద్ మండలం గోకఫసల్వాడ్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**అధికారులకు దిశానిర్దేశం**

430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. (మిగతా 2లో)

# సీఎం రేవంత్ రెడ్డి భద్రతా వివరాలు లీక్



▶▶| సైబర్ క్రైమ్ ఠాణాలో కేసు నమోదు

**టి మీడియా ,సెప్టెంబర్ 4 , హైదరాబాద్ బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటన భద్రత, బందోబస్తుకు సంబంధించి అత్యంత రహస్య వివరాలను సామాజిక మాధ్యమం? ఎక్స్?లో పోస్టు చేసినందుకు తెలుగు స్క్రైబ్ ఖాతా నిర్వాహకులపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్? స్టేషన్?లో కేసు నమోదైంది. ముఖ్యమంత్రి ప్రధాన భద్రతాధికారి (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేశారు. జులై 14న హైదరాబాద్?లోని ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్?లో ఇదే ఫిర్యాదుతో కేసు నమోదవ్వగా, హైదరాబాద్ నగర అడిషనల్ కమిషనర్(క్రైమ్స్) ఆదేశాలతో సైబర్ క్రైమ్‌కు బదిలీ చేసి రీ రిజిస్టర్ చేశారు.

**ఫిర్యాదులోని వివరాలివీ**

ముఖ్యమంత్రి జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీకి సంబంధించి అత్యంత రహస్య సమాచారాన్ని తెలుగు స్క్రైబ్ ఎక్స్ అనే సోషల్ మీడియా అకౌంట్? ఎక్స్?లో బహిర్గతం చేసినట్లు గుర్తించామని ఫిర్యాదులో ఆ భద్రతాధికారి పేర్కొన్నారు. జూన్ 13న సీఎం దిల్లీ పర్యటన, నిమిషాల వారీగా షెడ్యూల్, బందోబస్తు ఏర్పాట్ల గురించి దిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్, అక్కడి ప్రభుత్వ అధికారిక తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, డీజీపీ సహా కొందరు అధికారులకు (మిగతా 2లో)

# కుదరని ఏకాభిప్రాయం




▶▶| కృష్ణా జలాల కేటాయింపుపై ప్రతిష్టంభన

**టి మీడియా ,సెప్టెంబర్ 4 , హైదరాబాద్ బ్యూరో :** కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.

**మరోసారి భిన్నాభిప్రాయాలు**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం**

రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి (మిగతా 2లో)

# మహిళలు కోటీశ్వరులవ్వాలి



▶▶| మంత్రి సీతక్క

**టి మీడియా ,సెప్టెంబర్ 4 , సత్తుపల్లి :** మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉండాలని, తమకు నచ్చిన విధంగా జీవించే ఆర్థిక స్వేచ్ఛను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల ఎం.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సదస్సులో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లతో కలిసి పాల్గొన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు పెద్ద ఎత్తున (మిగతా 2లో)

# కాలుష్యం కలుపుతున్నారు



▶▶| పన్నులు ఎగ్గొడుతున్నారు

▶▶| ఆంధ్రా పేపర్ మిల్స్‌పై పవన్ తీవ్ర ఆగ్రహం

**టి మీడియా ,సెప్టెంబర్ 4 , రాజమండ్రి :** రాజమహేంద్రవరం ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు ఎగవేయటంతో పాటు గోదావరిలో యథేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నారని (మిగతా 2లో)

# కొడంగల్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కుదరని ఏకాభిప్రాయం

(మొదటి పేజీ తరువాయి)
నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు.

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహామూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి



**టీ మీడియా, సెప్టెంబర్ 4, ఆత్మకూరు**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పట్టణంలోని యాదవ, గొల్ల కులస్తులు, ఆత్మకూరు పట్టణ ప్రజలు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలతో పెద్దలు భజన కీర్తనలతో డప్పులతో ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా జరిగింది. యాదవ గొల్ల మహిళలు పల్లకి సేవ , శ్రీకృష్ణుని విగ్రహ రథముతో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ సామాజిక ఆధ్యాత్మిక యువజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చివరగా ఉట్లూ కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో రవి యాదవ్ తులసిరాజ్ యాదవ్ గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ బాలరాజు యాదవ్, రాజు యాదవ్ తో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు

# పాలేరులో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి

**టీ మీడియా ఆగస్టు 4 ,కూసుమంచి:**
శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ కేంద్రం పాలేరు గ్రామంలో ఉట్టి ( ఉట్లు ) కొట్టు ఉత్సాహ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి దేవత మూర్తులకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మేళ తాళాల వాయిద్యాల నడుమ, వేదమంత్రోచరణ తో పండితులు అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ యాదవ కులస్తులు ఉట్టి కొట్టుడు ప్రారంభించి, ఈలలు, కేరింతలు కొడుతూ అత్యంత ఉత్సాహభరితంగా వేడుకలు కొనసాగాయి. అనంతరం నూనె పూసిన ఓ ఇనుపస్తంభానికి చివరన నగదు ( కాగితాలు ) డబ్బులు వేలాడ కట్టగా, యాదవ యువకులు ఒకరిపై ఒకరు మెట్లుగా ఏర్పడి అట్టి డబ్బులను అందుకొని తీసుకొచ్చారు. దాంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు ఎల్లావుల భద్రమ్మ లింగయ్య, పాలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచులు రామ సహాయం మాధవి రెడ్డి, బండ్ల మంగిరెడ్డి, గ్రామ పెద్దలు



ఎడవెల్లి సత్యనారాయణ, బానోతు ఉప్ప ( ఉప్పయ్య ), అద్దంకి శ్రీధర్, గోపి ఉపేందర్, అద్దంకి చంద్రయ్య, కోటయ్య, ఎడవెల్లి పుల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి, కృష్ణయ్య , అశోక్, వీరేష్, వినోద్, రామకృష్ణ, ఉమేష్, శీలం శ్రీను , వెంకన్న, శీలం భద్రయ్య, బత్తుల ఉప్పయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముళ్లపొదల్లో పసికందు

**టీ మీడియా ఆగస్టు 4 ,దమ్మపేట:**
ఆ చిన్నారికి లోకం ఇంకా తెలియదు.. కానీ లోకం మాత్రం ఆ చిన్నారిని చూసి ప్రశ్నిస్తోంది. తల్లి ఒడిలో వెచ్చగా నిద్రించాల్సిన వేళ.. ముళ్లపొదల్లో ఒంటరిగా పడివున్న నవజాత శిశువు దృశ్యం పట్వారిగూడెం ప్రజల హృదయాలను కలచివేసింది. ఏ పాపం చేయని ఓ పసికందు కన్నవారి ప్రేమకు నోచుకోకముందే ముళ్లపొదల మధ్యకు చేరిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పట్వారిగూడెంలో తీవ్ర కలకలం రేపింది.గురువారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పట్వారిగూడెం ఎస్సీ కాలనీ సమీపంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడి క్లినిక్ వద్ద ఉన్న ముళ్లపొదల్లో పసికందును వదిలివెళ్లారు. రాత్రి చీకటిలో ఎవరికీ కనిపించకుండా అక్కడ వదిలివెళ్లిన ఆ శిశువు తెల్లవారేసరికి స్థానికుల కంటపడింది. ఉదయం అటుగా వెళ్తున్న కొందరు స్థానికులు ముళ్ల మధ్య కదలికలను గమనించి దగ్గరకు వెళ్లి చూడగా, ప్రాణం కోసం విలవిలలాడుతున్న నవజాత శిశువు కనిపించింది. ఈ దృశ్యం చూసిన వారు తీవ్రంగా చలించిపోయారు. వెంటనే ఆ చిన్నారిని ముళ్లపొదల నుంచి సురక్షితంగా బయటకు తీసి సమీపంలోని ఓ ఇంటికి తరలించారు. అనంతరం స్థానికుల సమాచారం మేరకు మహిళా సంక్షేమ అధికారిని హేమసత్య, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శిశువు సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టారు.

# సీఎం రేవంత్ రెడ్డి భద్రతా వివరాలు లీక్

(మొదటి పేజీ తరువాయి)
వైర్‌లెస్‌గా మెసేజ్ పంపించినట్లు చెప్పారు. జడ్ ప్లస్ స్థాయికి అనుగుణంగా స్పెషల్?గా భద్రతా ఏర్పాట్లు చేయాలని సీఎం బ్లడ్ గ్రూపు, ప్రధాన భద్రతాధికారి ఫోన్ నంబర్లను ఆ మెసేజ్?లో పేర్కొన్నట్లు ఫ్రాంక్లిన్ పేర్కొన్నారు.

**పర్యటన కొనసాగుతుండగానే బయటకు వివరాలు**

ఈ విషయాలను తెలుగు స్క్రైబ్ తన ఎక్స్ హ్యాండిల్‌లో పోస్టు చేయడంతో భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర వివరాలు ముఖ్యమంత్రి పర్యటన కొనసాగుతుండగానే బయటకు వచ్చాయని, వైర్‌లెస్ సందేశం బహిరంగంగా వెలువరించడానికి నిబంధనల ప్రకారం అనుమతి లేదని స్పష్టం చేశారు. అధికారుల్లోనే ఎవరో ఒకరు అక్రమంగా సోషల్ మీడియా అకౌంట్?కు వివరాలు పంపినట్లు తెలుస్తోందని, ఈ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు జరిపి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళలు కోటీశ్వరులవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్నారంటే ప్రభుత్వంపై వారికి ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని మంత్రి తెలిపారు.

**విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత**

మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులందరికీ చదువు నేర్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలు విద్యావంతులై, తమ పిల్లలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని సూచించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందిస్తున్న పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. చిన్న స్థాయిలో కుట్టు మిషన్‌తో ప్రారంభించిన మహిళలు నేడు పెద్ద కంపెనీలు నిర్వహించే స్థాయికి ఎదుగుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహ్మాన్ బేగం, కల్లూరు ఎసీపీ వసుందర, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం కలుపుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)
మండిపడ్డారు. 2016 తర్వాత కాతేరు గ్రామ పంచాయతీకిగానీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు గానీ ఒక్క రూపాయి పన్ను కూడా చెల్లించలేదని పవన్ తెలిపారు. రూ. 21.34 కోట్ల వరకు స్థానిక సంస్థలకు పన్నులు బకాయి ఉందని, నోటీసులు ఇచ్చిన ప్రతిసారీ కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తున్నారని అసహనం వెలిబుచ్చారు.రాజమహేంద్రవరం నగరం మొత్తం దాదాపు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటే, ఆ మిల్లు నుంచి 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వస్తున్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వ్యర్థాల్లో పరిమితికి మించి కాలుష్య కారకాలు ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందన్నారు. లీటర్ నీటికి 36 మిల్లీగ్రాముల బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) ఉందని, నిర్ణీత ప్రమాణాల కంటే 20 శాతం అధికమని తెలిపారు. ఫాస్ఫేట్ 5.3 మిల్లీగ్రాములు, సల్ఫైడ్స్ 3.4 మిల్లీగ్రాములు ఉన్నట్లు చెప్పారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాలతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని వివరించారు.

**కంపెనీని సీజ్ చేయొచ్చు**

కాలుష్యం కారణంగా నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గి జలచరాల మనుగడకు ఇబ్బంది అవుతోందని, గోదావరి నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పినా పాటించలేదని మండిపడ్డారు. మీ ఉల్లంఘనలకు పరిశ్రమలో కార్యకలాపాలు నిలిపివేసి కంపెనీని సీజ్ చేయొచ్చు, ఏకంగా లైసెన్స్ రద్దు చేయొచ్చన్నారు. అయినప్పటికీ పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందస్తు హెచ్చరికగా షోకాజ్ నోటీసులు ఇచ్చి తప్పుని సరిదిద్దుకునే అవకాశం ఇచ్చి మూడు నెలలైనా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సమన్స్ జారీ**

కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సూచనలు కనీస స్పందన పూర్తిగా కొరవడిందన్నారు. అందుకే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణం ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్?కి సమన్స్ జారీ చేసి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్‌తో పాటు ప్రభుత్వ న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సిళ్ల ఇటువంటి ఉల్లంఘనలకు సంబంధించిన కేసుల విచారణను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజా ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ముందుకు తీసుకువెళ్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# నష్టపోయిన రైతాంగాన్నీ ఆదుకోవాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 4 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోనీ వై శాఖాపూర్ గ్రామానికి జక్కుల వెంకటయ్య తెలంగాణా రైతాంగ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి వ్యవసాయం పై వనపర్తి రూరల్ ప్రాంతంలోనీ కాలువల కింద పంట పండించే రైతులు చందాపూర్ దత్తాయపల్లి తాండాల గ్రామాల కరువు ప్రాంతాలను తెలంగాణ రైతాంగ పోరాట సమితి ఆధ్వర్యంలో రైతాంగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య దత్తాయిపల్లి చందాపూర్ రైతులతో కరువు వల్ల ఎండిపోయిన బోర్లను అక్కడి సాగు పంట భూములను పరిశీలించడం జరిగింది ఈ గ్రామాలలో ఎండిపోయిన బోర్లను ఎండిపోతున్న బోర్ల నుండి వస్తున్న నీరు ఒక్క నిమిషం కూడా నీళ్లు రావడం లేదు కనీసం బోర్ల కనీసం మనుషులు త్రాగడానికి నిమిషం కూడా నీరు వచ్చే పరిస్థితి లేదు అంటే కరువు



పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నదో తెలుస్తున్నది. వరినార్లు ఎండిపోతున్నాయి కార్యక్రమంలో చందాపూర్ దత్తాయిపల్లి రైతులు వెంకట్ రెడ్డి ఎల్లన్న కృష్ణారెడ్డి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వంటా వార్పు నిరసన



**టీ మీడియా, సెప్టెంబర్ 4 , కరీంనగర్ :**
కరీంనగర్ కలెక్టరేట్‌ఎదుట గులాబీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున నిరసన గళం వినిపించారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలు పడుతున్న అవస్థలను ఎండగట్టేందుకు, వారికి అండగా నిలిచేందుకు నగర శాఖ ఆధ్వర్యంలో 'వంటా వార్పు' కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలతో కలిసి వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమం మహిళలతో ముడిపడి ఉంటుందని, అలాంటి మహిళలనే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ప్ర భుత్వ హయాంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు 'కళ్యాణ లక్ష్మి' పథకాన్ని అత్యంత విజయవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగులతో పాటు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, సుధగోని మాధవి, గాదె రూప, యూసుఫ్, అలీ, జమ్మి, కరీంనగర్ రూరల్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్ లు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు.. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కలాకా రులను ప్రోత్సహించాలి



టీ మీడియా, సెప్టెంబర్ 4 ,పెబ్బేరు:వనపర్తి జిల్లా పెబ్బేరుకు చెందిన కళాకారులు సమాజానికి సంస్కృతికి ప్రతిబింబం లాంటి వారని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు పెబ్బేరు పట్టణంలో వి ఎం సి రికార్డింగ్ స్టూడియోను ఏర్పాటు చేసి ఔత్సాహిక గాయకులను కళాకారులను ప్రోత్సహిస్తున్న ఎల్లరెడ్డి అభినందనీయులని అన్నారు ఈ సందర్భంగా వి ఎం సి మ్యూజిక్ స్టూడియోలో ఎల్లరెడ్డిని శాలువా మెమెంటోతో సన్మానించారు గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి స్టూడియోలు ఎంతో అవసరమని తెలంగాణ జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పృథ్వీ రాజ్ వెంకటస్వామి షఫీ చంద్రయ్య విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో ఒక్క పని పూర్తి చేయలే :బాజపా




టీ మీడియా, సెప్టెంబర్ 04 పెబ్బేరు:వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బా జ పా అధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి బా జ పా శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 వెయ్యి రోజుల పాలనలో భాగంగా పెబ్బేరు మండలం లో ఏ ఒక్క పని కూడా పూర్తి చేయకుండా ఈ సంబరాలు చేయటం తగదు. వనపర్తి రోడ్డు నిర్మాణం ఎన్ హెచ్ 44 హై వే కు ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం సిమెంట్ రోడ్లు మురికి కాలువలు ఫిషరీస్ కాలేజ్ రోడ్డు ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది పరికరాల కొరత తదితర సమస్యలు ఉన్నప్పటికీ ఏటువంటి అభివృద్ధి పనులు చేయకుండా ఉండటం మున్సిపల్ ఎన్నికల కు ముందు ఇచ్చిన ప్రొసీడింగ్స్ నిధులు పూర్తి స్థాయిలో మంజూరు చేయకుండా ఈ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అని తక్షణమే అన్ని పనులను పూర్తి చేయాలని బా జ పా పెబ్బేరు పట్టణ శాఖ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతికుమార్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గౌని హేమా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి రాఘవేంద్ర గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు జిల్లా ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్రం రమేష్ బాబు జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహ నాయుడు సీనియర్ నేత చింతల రామకృష్ణ యాదవ్ కిసాన్ మోర్చా నాయకులు కసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ వో బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 1000 రోజులైనా అమలు కాని గ్యారెంటీలు

**•టీ మీడియా ,సెప్టెంబర్ 4, ఆత్మకూరు:వనపర్తి జిల్లా**

ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించిన గులాబీ శ్రేణులు. 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించారు.హామీలు ఎగ్గొట్టిన దగాకోరు ప్రభుత్వంపై నిరసనగాఆత్మకూర్ మండల కేంద్రంలో వంట-వార్పు కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన భారీ ర్యాలీ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ వెయ్యి పాలనలో ఆరు గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చడంలో విఫలమైనందని, వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పెన్షన్లు అలాగే కెసిఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వానికి నిరసనగా ఈరోజు ఆత్మకూరు గాంధీ చౌరస్తాలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించమని ఆయన అన్నారు . ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి హామీలన్నీ అమలు చేయాలి లేదంటే సమస్యను ఇంకా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మద్యం షాపులకు చట్టం 'గోవింద'!





- **విద్య, వైద్యశాలల మధ్య 'బెల్ట్' షాపులు**
- **కిరాణా దుకాణాల మాటున అక్రమ విక్రయాలు**
- **-నిర్వహణ కోసం లక్షల్లో వసూళ్లు**

టీ మీడియా, సెప్టెంబర్ 4, ఖమ్మం బ్యూరో: నగరంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ మద్యం షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే వైన్స్, బార్‌లకు అనుబంధంగా వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో ప్రాంతంలోని బెల్ట్ షాపునకు ఒక్కో రేటు చొప్పున 'గుడ్‌విల్' పేరుతో మద్యం దుకాణాల నిర్వాహకులు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. ఆ మొత్తం లక్షల్లోనే ఉంటోందన్న ఆరోపణలు ఉన్నాయి.

ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు మద్యం బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారని, అక్కడ అధిక ధరలకు లూజ్ విక్రయాలు కొనసాగుతున్నాయని సమాచారం. పోలీసు, ఎక్సైజ్ శాఖల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మద్యం షాపుల నిర్వాహకులే చూసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.విద్య, వైద్యశాలల మధ్య, అంతేకాకుండా నిత్యం రద్దీగా ఉండే పోలీస్ హెడ్‌క్వార్టర్స్ రోడ్డుకు అత్యంత సమీపంలోనూ అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడం పరిస్థితికి అద్దం పడుతోంది.నగరంలో వందకు పైగా బెల్ట్ షాపులు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఒకప్పుడు రహస్యంగా సాగిన బెల్ట్ షాపుల వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే కొనసాగుతోంది.

**ఆస్పత్రుల మధ్యలో..**

ఎన్ఎస్టీ రోడ్డులో కృష్ణ మెస్ పక్కన ఉన్న మద్యం షాపునకు ఇరువైపులా ప్రైవేట్ వైద్యశాలలు, లేడీస్ హాస్టళ్లూ ఉన్నాయి. ప్రతిరోజూ లక్షల్లో ఇక్కడ బార్ షాప్ తరహాలో మద్యం విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.గత ఐదేళ్లుగా ఇక్కడ ముందు వైపు నివాసాలు, వెనుక సందు రోడ్డు మార్గంలో బెల్ట్ మద్యం దుకాణం కొనసాగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఫోన్, గూగుల్ పే సౌకర్యంతో పాటు సిట్టింగ్, ఫుడ్ సప్లయ్ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలుస్తోంది.ప్రభుత్వానికి ఎలాంటి ఫీజు చెల్లించకుండానే నిర్వహిస్తున్న ఈ అక్రమ దుకాణానికి మద్యం సరఫరా చేసే మద్యం దుకాణం యాజమాన్యానికి లక్షల్లో 'కప్పం' చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లేడీస్ హాస్టల్, పేరుగాంచిన కృష్ణ మెస్ వంటి ప్రాంతాలు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. చట్టం 'గోవింద' ఆశీస్సులతోనే ఇది నడుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఎస్పీ ఆఫీస్ రోడ్డుకు ఎదురుగా..**

నిత్యం రద్దీగా ఉండే, జాతీయ రహదారికి అనుసంధానమైన చర్చి కాంపౌండ్ నుంచి శాంతినగర్ వైపు వెళ్లే మార్గంలో ఎస్పీ ఆఫీస్ (పోలీస్ హెడ్‌క్వార్టర్స్) మెయిన్ రోడ్ ఉంది. అత్యంత భద్రతా కేంద్రంగా ఉన్న ఈ రోడ్డుకు ఎదురుగా పరదాలు కట్టి మరీ భారీ బెల్ట్ సిట్టింగ్ మద్యం దుకాణం నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అక్కడికి వచ్చే మందుబాబుల వాహనాలను ప్రమాదకరంగా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారని, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. శ్రావణ మాసంలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఈ అక్రమ మద్యం దుకాణం మందుబాబులతో పగటిపూటే కిక్కిరిసిపోతోందని సమాచారం.ఇక మామిళ్లగూడెం రామాలయం వెనుక, ముస్తఫానగర్ నుంచి మమత బైపాస్‌కు వెళ్లే మార్గంలో ఉసిక ట్రాక్టర్ల సమీపంలో, రేణుకానగర్ రోడ్డులో, చివరికి సంభానినగర్ బోర్డు లోపలి మార్గంలో ఉన్న ఎస్‌బీఐ సర్వీస్ సెంటర్ (కిరాణా షాప్)లో కూడా ముందు పచారీ దుకాణం, వెనుక 'గోవింద' చట్టానికి చెందిన అక్రమ మద్యం దుకాణాలు నడుస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

నగరం నలువైపులా ఇలాంటి అక్రమ మద్యం దుకాణాలు వందకు పైగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

**క్యాంటీన్ ముసుగులో..**

మద్యం దుకాణాలు, బార్ షాప్‌లకు అనుబంధంగా ఉన్న క్యాంటీన్లు---వీటిలో చాలా వరకు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి---అక్రమ మద్యం విక్రయాలకు కేంద్రాలుగా మారుతున్నాయని తెలుస్తోంది.స్టేషన్ రోడ్డులోని బాలాజీ బార్, క్రిస్టల్ బార్ వంటి వాటి క్యాంటీన్లలో 24/7 మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.శబరి లిక్కర్ మార్ట్‌లకు వైన్ షాపులుగా మాత్రమే లైసెన్స్ ఉందని, లూజ్ విక్రయాలకు అనుమతి లేదని స్థానికులు చెబుతున్నారు. అందుకు విరుద్ధంగా క్యాంటీన్ల మాటున బార్ షాప్‌ల తరహాలో సిట్టింగ్‌లు ఏర్పాటు చేసి, మూడు, నాలుగు కౌంటర్ల ద్వారా లూజ్ విక్రయాలు చేయడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.ఈ మొత్తం వ్యవహారం ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.('గోవింద' చట్టం అమలు, తనిఖీల నివేదికల తయారీపై మరో కథనంలో.).



## ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించాం



టీ మీడియా, సెప్టెంబర్ 4 ,కొత్తకోట:దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మదనపురం, కొత్తకోట మండలాలలో నిర్వహించిన భారీ సంబరాలు, బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డఅనంతరం మదనపురం, కొత్తకోట లలో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొని ప్రసంగించారు.ఉదయం మదనపురం మండలం దుప్పల్లి గ్రామంలో మొదలైన బైక్ ర్యాలీ కొత్తపల్లి మీదుగా మదనపురం మీదుగా కొత్తకోట, కానయ పల్లి, సంకిరెడ్డిపల్లి అమడబాకుల మీదుగా కొత్తకోటకు చేరుకుంది, తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ పాలనలో దేవరకపదేళ్లలో బిఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను మేము వెయ్యి రోజుల్లో చేసి చూపించామని అన్నారు.దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణాలు జరుగుతున్నాయని,విద్య పరంగా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కనీసం దేవరకద్ర నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్, చిన్నచింతకుంట మండలంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయలేదని, మన ప్రజా ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో దేవరకద్రలో డిగ్రీ కాలేజ్, చిన్నచింతకుంట లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశామని తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను నెరవేర్చిందని తెలిపారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించారని తెలిపారు.

## గత అప్పులు నేటి శాపాలు

**• బాలగాని శ్రీనివాస్ గౌడ్**



టిమీడియా,సెప్టెంబర్ 4, కురవి: గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారాన్ని అధిగమిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకటరెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు నీలం వెంకన్న, లాల్ సింగ్, చింతమల్ల ప్రవీణ్, జక్కుల మాధవి-నాగన్న, మాలోత్ స్వరూప-హరిలాల్, బండ రాజేశ్వరి-రామకృష్ణ, మంగా-దేవేందర్, నీలా-మంగీలాల్, భూక్య కవిత-సుధాకర్, ఉప సర్పంచులు మంగీలాల్, కొర్ని సునీత-చందు, గ్రామ అధ్యక్షులు బండి మల్లయ్య, దొంగల జనార్దన్ రెడ్డి, గాండ్ల సతీష్, ఎస్కే యాకూబ్ పాషా, భూక్య కిషన్ నాయక్, అనబత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, బత్తుల వీరన్న, బసవ ప్రభాకర్, గడిల బిక్షపతి, మిరియాల లక్ష్మయ్య, సంగేమ్ నాగరాజు, భూక్య కుమార్, తరాల వీరన్న, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల విజయోత్సవం



టీ మీడియా .సెప్టెంబర్ 4 .ఆత్మకూరు:వనపర్తి జిల్లా ఆత్మకూరు లో మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాలతో... తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.మంత్రివర్యులు వాకిటి శ్రీహరి నాయకత్వంలో డయాలసిస్ సెంటర్, ఆత్మకూరు నుండి గద్వాల్ పోయే రోడ్డులో కృష్ణా నదిపై బ్రిడ్జి, మార్కెట్ యార్డ్ భవనం నిర్మాణం, ప్రతి వార్డులో మురికి కాలువలు, ఇలాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని నాయకులు, కార్యకర్తలు అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమిలో పాఠశాల విద్యార్థులు




టీ మీడియా, సెప్టెంబర్ 4, ఆత్మకూరు:వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ టి.జె సాయిచరణ్ ,ప్రిన్సిపాల్ లతా , గంగాధర్ ,అంజనీ పాల్గొన్నారు .పాఠశాల ఉపాధ్యాయులు శాంత,చైతన్య,నాగలక్ష్మి, సువర్ణ, రుచి, తెలుగు తిరుమలేష్, రాజశేఖర్, వెంకటేష్ గౌడ్, నసీమ్, సుభాశీష్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముంధోస్తుగా పాఠశాలలోని ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కృష్ణుని వేషాలు,గోపికల వేషాలతో అందంగా అలంకరించి కృష్ణాష్టమి,గోకులాష్టమి వేడుక ఉత్సవాన్ని విద్యార్థులకు పండుగ ప్రత్యేకతను తెలియజేశాం. ఈ పండుగ సందర్భంగా ఉట్లు కట్టి, ఉట్ల పండుగ వేడుకను కూడా విద్యార్థులకు తెలియజేయడం,అందులో చిన్నారులు కృష్ణుని వేషధారణలో ఉండి ఉట్లు కొట్టడం, పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేకమైన వస్త్రాలను ధరించి అందరూ ఏకమై ఉట్లు కొట్టడం ఐక్యతకు గుర్తుగా ఉండి విద్యార్థులను,తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను ఆకర్షించింది.సమాజంలో పాపాలు, అన్యాయాలు మితిమీరిపోయినప్పుడు, కంసుడు వంటి రాక్షసులను అంతం చేసి, మంచివారిని రక్షించడానికి కృష్ణుడు అవతరించాడు అని మన పురాణాలు చెప్పాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, నాన్ టీచింగ్ వారికి ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ అందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సి ఐ ని సన్మానించిన మున్సిపల్ చైర్మన్




టీ మీడియా, సెప్టెంబర్ 04 పెబ్బేరు:వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ డి రమేష్‌ను పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సీఐని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ యంత్రాంగానికి మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు బాధ్యతలు స్వీకరించిన సీఐ ఓ డి రమేష్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు శాంతిభద్రతల నిర్వహణలో ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు మోతే రాములు రాములు యాదవ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# మత్తు ఇంజెక్షన్ల దందా గుట్టురట్టు

• కార్పెంటరీ షాపులో 7,550 వయల్స్ సీజ్



టి మీడియా ,సెప్టెంబర్ 4 , అమరావతి బ్యూరో : జంగారెడ్డిగూడెంలో యువతను మత్తులో ముంచుతున్న అక్రమ ఇంజెక్షన్ల దందా గుట్టు రట్టయింది. మత్తు కోసం వినియోగించే ట్రెమడాల్ ఇంజెక్షన్ల అక్రమ నిల్వలపై డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఈగల్ టీమ్ ముమ్మర తనిఖీలు చేపట్టాయి. చాకచక్యంగా ఓ కార్పెంటరీ దుకాణంలో దాచిన 7,550 మత్తు ఇంజెక్షన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడంతో కళ్లు చెదిరే నిజాలు వెలుగుచూశాయి.

మత్తు ఇంజెక్షన్ల విక్రయాలపై పక్కా సమాచారం అందుకున్న అధికారులు, ముందురోజు పట్టణంలోని లక్ష్మీ శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీపై దాడులు చేశారు. ఈ క్రమంలో ఏజెన్సీ నిర్వాహకుడు కిశోర్ అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. తన వద్ద ఎలాంటి మత్తు ఇంజెక్షన్లు లేవని బుకాయించాడు. వాటిని ఇప్పటికే డంపింగ్ యార్డులో పారేసి, ధ్వంసం చేసినట్లు అధికారుల ముందు అబద్ధం చెప్పాడు. కానీ కిశోర్ తీరుపై అనుమానం వచ్చిన అధికారులు, అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు గుట్టు బయటపడింది. కార్పెంటరీ షాపులో డంప్ తనిఖీలు జరిగితే దొరికిపోతాననే భయంతో కిశోర్ ఆ ఇంజెక్షన్లను ముందుగానే వేరే చోటికి తరలించాడు. స్థానిక డాంగేనగర్‌లోని తన స్నేహితుడు వేములూరి కుమార్ నిర్వహిస్తున్న 'శ్రీగాయత్రి టీఎంసీ వుడ్ వర్క్స్' (కార్పెంటరీ దుకాణం)లో భద్రపరిచాడు. విచారణలో కిశోర్ ఇచ్చిన సమాచారంతో గురువారం ఆ చెక్కల దుకాణంపై అధికారులు ఆకస్మిక దాడి చేశారు. నాలుగు బాక్సుల్లో దాచిన 7,550 ట్రెమడాల్ ఇంజెక్షన్లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జునరావు, అబిద్ ఆలీ స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా పట్టణంలోని భవానీ మెడికల్స్‌కు సైతం మరో మూడు వేల మత్తు ఇంజెక్షన్లను కిశోర్ విక్రయించినట్లు విచారణలో తేలిందని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు వెల్లడించారు. రంగంలోకి డీఎంహెచ్ఓ మత్తు ఇంజెక్షన్ల బాగోతం వెలుగుచూడటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ శోభ రంగంలోకి దిగారు. అక్రమ విక్రయాలకు పాల్పడిన రెండు మందుల ఏజెన్సీలను ఆమె స్వయంగా పరిశీలించారు. లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ భవనం బయట పడేసిన భారీ కాలం చెల్లిన (ఎక్స్‌పైరీ) మందుల నిల్వలను డీఎంహెచ్ఓ గమనించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తీజ్‌వేడుకల్లో వివాదం

• జేఎన్టీయూలో విద్యార్థుల పరస్పర దాడులు




టి మీడియా ,సెప్టెంబర్ 4 , హైదరాబాద్? బ్యూరో : హైదరాబాద్? కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో విద్యార్థుల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం రాత్రి నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఓ విద్యార్థిపై పలువురు దాడి చేశారు. అనంతరం గౌతమి, మంజీరా హాస్టళ్లలో విద్యార్థులు పరస్పరం దాడులకు దిగడంతో జేఎన్టీయూ ప్రాంగణం రణరంగంగా మారింది.ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కేపీహెచ్?బీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘర్షణకు దారి తీసిన కారణాలు, ఘటనలో పాల్గొన్న విద్యార్థుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. స్టూడెంట్ యూనియన్ల పేరుతో కొంతమంది రౌడీయిజం చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

## కానిస్టేబుల్‌పై కత్తితో దాడి



టి మీడియా ,సెప్టెంబర్ 4 , మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో కత్తిపోటు ఘటన కలకలం రేపింది. భార్యాభర్తల మధ్య గొడవకు సంబంధించి వచ్చిన డయల్-112 కాల్‌కు స్పందించి అక్కడికి వెళ్లిన బ్లూకోట్స్ కానిస్టేబుల్‌పై ఓ యువకుడు కత్తితో దాడి చేయడంతో ఆయన గాయపడ్డారు. అనంతరం ఇనుప రాడ్లతోనూ దాడి చేసినట్లు సమాచారం.వివరాల్లోకి వెళ్తే.. గురువారం రాత్రి తొర్రూరు పట్టణంలోని గంగోత్రి వాటర్ ప్లాంట్ ఎదురుగా భార్యాభర్తలు గొడవ పడుతున్నారంటూ మహిళ డయల్-112కు సమాచారం అందించింది. దీంతో తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో బ్లూకోట్స్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జాటోత్ రామచంద్ర రాత్రి సుమారు 11.20 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అక్కడ పరిస్థితిని తెలుసుకునే క్రమంలో దంతాలపల్లి మండలం ఆగపేట తూర్పు తండాకు చెందిన గూగుల్ కోటేశ్వర్ ఒక్కసారిగా కత్తితో కానిస్టేబుల్ రామచంద్రపై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎడమ చేతి కింద, గుండె సమీపంలో కత్తిపోటు తగిలి గాయమైంది. అంతటితో ఆగకుండా నిందితుడు రెండు ఇనుప రాడ్లతో కూడా దాడి చేసినట్లు సమాచారం.వెంటనే రామచంద్ర మరో పోలీస్ సిబ్బందికి సమాచారం అందించగా, పెట్రోలింగ్ వాహనంలో ఆయనను దవాఖానకు తరలించారు. వైద్యులు చికిత్స అందించి సుమారు ఆరు కుట్లు వేసినట్లు సమాచారం. ప్రస్తుతం కానిస్టేబుల్ రామచంద్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. కాగా, ఘటనకు పాల్పడిన కోటేశ్వర్‌ను పోలీసులు రాత్రికి రాత్రే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఏపీలో స్థానిక సమరానికి ముందడుగు..
## -మూడు దశల్లో మున్సిపల్ వార్డుల డీలిమిటేషన్




టి మీడియా ,సెప్టెంబర్ 4 , అమరావతి బ్యూరో : ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా మరో కీలక ప్రక్రియ ముందుకు సాగుతోంది. ఈ ఎన్నికల నేపథ్యంలో వార్డుల పునర్విభజనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల హద్దులను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియను పూర్తి చేసేందుకు మున్సిపల్ శాఖ టైమ్‌లైన్ రూపొందించింది. మొత్తం 39 పట్టణ స్థానిక సంస్థల్లో దశలవారీగా డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. మొదటి దశలో 26 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్ ప్రక్రియకు సెప్టెంబర్ 3ను గడువుగా నిర్ణయించారు. పార్వతీపురం, సాలూరు, నర్సీపట్నం, విజయవాడ, రామచంద్రాపురం, జగ్గయ్యపేట, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి, మార్కాపురం, చీరాల, చిత్తూరు, అనంతపురం, కర్నూలు తదితర పట్టణాలు ఇందులో ఉన్నాయి.

తొలి విడతలో తిరుపతి సహా మరిన్ని పట్టణాలు కూడా ఉన్నాయి. వాటిలో ప్రొద్దుటూరు, రాయచోటి, రాయదుర్గం, పుట్టపర్తి, బద్వేల్, నగరి, పుత్తూరు, కదిరి, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, పలమనేరు, తిరుపతి వంటి పట్టణాల్లోనూ సెప్టెంబర్ 3 నాటికి వార్డుల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసేలా షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

రెండో దశలో సెప్టెంబర్ 8 కీలకంగా మారింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఏలూరు, మచిలీపట్నం, పెడన, పిఠాపురం, ఒంగోలు, గుంటూరు, కడప, ధర్మవరం, తాడిపత్రి, నంద్యాలల్లో ఆ తేదీ నాటికి డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఇక మూడో దశలో చిలకలూరిపేట, నెల్లూరు పట్టణ స్థానిక సంస్థల్లో సెప్టెంబర్ 15 నాటికి వార్డుల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. దీంతో 39 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్ ప్రక్రియను దశలవారీగా పూర్తి చేసేలా మున్సిపల్ శాఖ కార్యాచరణ రూపొందించింది

**ఎన్నికల నేపథ్యంలో డీలిమిటేషన్‌కు ప్రాధాన్యత**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వార్డుల పునర్విభజన ప్రక్రియ కీలకంగా మారింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక ప్రక్రియల్లో వార్డుల హద్దుల నిర్ణయం ముఖ్యమైన అంశం కావడంతో.. 39 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్‌ను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసే దిశగా మున్సిపల్ శాఖ ముందుకు సాగుతోంది.

**సెప్టెంబర్ 3, 8, 15.. మూడు కీలక తేదీలు**

మొత్తంగా 39 పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియను మూడు దశల్లో పూర్తి చేయాలని షెడ్యూల్ ఖరారైంది. తొలి దశకు సెప్టెంబర్ 3, రెండో దశకు సెప్టెంబర్ 8, చివరి దశకు సెప్టెంబర్ 15ను గడువుగా నిర్ణయించారు. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తవుతున్న కొద్దీ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో తదుపరి ప్రక్రియలకు మార్గం సుగమం కానుంది.

# సంక్షేమానికి అన్ని చర్యలు

**• మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



టీ మీడియా ,సెప్టెంబర్ 4 , రఘునాథపాలెం :మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంఅన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం పుటానితాండ గ్రామంలో పుటానితాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తాండ వరకు రూ. 330.92 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచేయాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూరగాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతరపంటగా కూరగాయలు వేస్తే అదనంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి వివరించారు. మండలంలోని పొలాల దారులు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ. 100 కోట్ల ప్రతిపాదనల్లో భాగంగా రూ. 75 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే దాదాపు 200 రోడ్లకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలానికి తహశీల్దార్ కార్యాలయం, ఇతర మండల స్థాయి కార్యాలయాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి అనూప్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డీసీవో గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, ఇర్రిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఈఈ మహేష్ బాబు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్ మూడ్ చిన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి

**• మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి**




టీ మీడియా,సెప్టెంబర్4,భద్రాచలం : శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని,మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు.అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**లిగత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు**

గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు

## కన్నులపండువగా కృష్ణాష్టమి వేడుకలు



టీ మీడియా ,సెప్టెంబర్ 4 ,ఆళ్లపల్లి: ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రాంగణంలో శుక్రవారం నాడు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆధ్యాత్మిక చైతన్యాన్ని, జాతీయ భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఆధ్యాత్మిక వేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల ప్రఖండ అధ్యక్షుడు డాక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ---విశ్వహిందూ పరిషత్ సమాజంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సురక్షత అనే ముక్కోణపు సూత్రాలపై పనిచేస్తుందని స్పష్టం చేశారు.కులమత, లింగ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచే పిల్లలలో దైవభక్తితో పాటు దేశభక్తిని నూరిపోసి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, ప్రతి ఒక్కరూ దేశ సేవకు పునరంకితం కావాలని సూచించారువిశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్ళపల్లి మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం, తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం పట్ల ఆయన ప్రత్యేక సంతోషాన్ని వ్యక్తం చేశారు.?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో?గుండెబోయిన రామకృష్ణ (విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహ ప్రముక్)పోలబోయిన రామయ్య (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏకల్ అభియాన్ పాఠశాల ఇన్చార్జ్)కొర్స మంజుల, వనపర్తి జయశ్రీ, సాంబశివరావు, సంధ్య, మహేశ్వరి, ఎట్టి సుహాసిని, పూణెం బుచ్చమ్మ, కొమరం రాజేశ్వరి, పూణేం పుల్లయ్య, ఎట్టి రవీంద్ర కుమారి, కొమరం ఊర్మిళా కుమారి తదితరులు పాల్గొన్నారు.?కార్యక్రమం అనంతరం భక్తులకు, చిన్నారులకు ప్రసాద వితరణ గావించారు. మండలంలో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ కోలాహలంగా ముగిశాయి.

## బీఆర్ఎస్ వంటా వార్పు కార్యక్రమం



టీ మీడియా ,సెప్టెంబర్ 4 ,ఖమ్మం :కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తానని ఇచ్చిన 420 హామీలు,ఆరు గ్యారెంటీలు 1000 రోజులైనా అమలు చేయనందుకు నిరసనగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం పాత ధర్నా చౌక్ వద్ద వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు.ప్రజలను మభ్యపెట్టి, తెలంగాణలో ప్రతి మహిళకు ?2,500 ఇస్తా అన్న హామీని నెరవేర్చలేదు.వృద్దులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు,పీడిత కార్మికులకు ?4,000 పెన్షన్ చేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు పగడాల నాగరాజు,భీరెడ్డి నాగచంద్ర రెడ్డి,కర్నాటి కృష్ణ,బచ్చు విజయ్ కుమార్,ఖమర్,మక్బుల్, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి,పల్లా రోజులీనా, పగడాల శ్రీవిద్య,బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్,మాటేటి అరుణ నాగేశ్వరరావు,తోట రామారావు,బత్తుల మురళి,లక్ష్మి ప్రసన్న,షకీనా మరియు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వరుసగా రెండోసారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా శంకర్

**•'ఉద్దీపకం' పుస్తకాల రచయితగా ప్రత్యేక గుర్తింపు**

**•ఐటీడీఏ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక**

టీ మీడియా,సెప్టెంబర్04,సింగరేణి(కారేపల్లి):ఐటీడీఏ భద్రాచలం పరిధిలో




ఉత్తమ ఉపాధ్యాయుడిగా కారేపల్లికి చెందిన గుగులోత్ శంకర్ ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భద్రాచలంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు .కారేపల్లికి చెందిన శంకర్ ప్రస్తుతం ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఐటీడీఏ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'ఉద్దీపకం-1, 2, 3' పుస్తకాల రచయితగా, రిసోర్స్ పర్సన్‌గా ఆయన సేవలందించారు.విద్యాబోధనలో చూపుతున్న ప్రతిభ,విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషితో విద్యార్థులు,అధికారులు,ఉపాధ్యాయ వర్గాల మన్ననలు పొందారు.గత ఏడాది కూడా శంకర్ ఉత్తమ ఎస్సీఆర్పీ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొంది ఐటీడీఏ పీవో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.మరోసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడంతో తోటి ఉపాధ్యాయులు,విద్యాభిమానులు ఆయనను అభినందించారు.

## కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు

**•కృష్ణుడు,గోపికల వేషధారణలో చిన్నారుల సందడి**

టీ మీడియా,సెప్టెంబర్ 04,సింగరేణి(కారేపల్లి):ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో,కన్నుల పండువగా నిర్వహించారు.గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,భజనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో సందడి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బస్టాండ్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం,భగవద్గీత బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ధర్మం,సత్యంన్యాయం,కర్తవ్యనిష్ఠ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు,శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని,ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.గ్రామస్తులంతా ఐకమత్యంతో వేడుకల్లో పాల్గొని కృష్ణాష్టమిని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.



## యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



టీ మీడియా ,సెప్టెంబర్ 4, ఆళ్లపల్లి :కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని మర్కోడు గ్రామంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం సంతరించుకుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గ్రామంలో అత్యంత వైభవంగా, ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలోని చిన్నారులు శ్రీకృష్ణుడిస్ఫురింపజేసేలా రకరకాల వేషధారణలతోఅలరించారు. చిన్నారి బాలురు శిరస్సుపై నెమలిచేతిలో మురళీధరించి బాలకృష్ణుడి వేషధారణలో కనిపించగా, బాలికలు రంగురంగుల దుస్తులతో పట్టుపావడాలు ధరించి గోపికమ్మల వేషాల్లో కన్నులపండువగా ముస్తాబయ్యారు. చిన్నారుల ముద్దులొలికే అలంకరణలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.?సాయంత్రం వేళ మర్కోడు సెంటర్లో స్థానిక రామాలయం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు సర్పంచ్ తో రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, తాళ్లపల్లి వెంకన్న గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. , ఉట్టి కొట్టిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అదేవిధంగా, శ్రీకృష్ణుడు మరియు గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించిన చిన్నారులందరికీ రామాలయం యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, రామాలయం యూత్ ప్రతినిధులు రణం మల్లికార్జున్, మన్యం సుబ్బారావు, సుతారి కృష్ణ వెంకటాచారి శ్రీనివాస్ చారి అన్వేష్, సాగర్, ముప్పారపు రాము శేఖర్, వేణు, హరీష్, వినయ్ యూసారపు సాయి గుండు చరణ్ లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, మహిళలు, యువకులు పాల్గొని వేడుకను దిగ్విజయం చేశారు.